RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 61 పేజీలు : 6 బుధవారం 28 ఆగస్టు 2024

Digital Edition

## జైలు నుండి ఎమ్మెల్సీ కవిత విడుదల

**మన సాక్షి గొంతుక డెస్క్**





సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఎమ్మెల్సీ కవిత తిహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ట్రయల్ కోర్టు నుంచి రిలీజ్ ఆర్డర్స్ అనంతరం కవిత జైలు నుంచి బయటకు వచ్చారు.. కవిత భర్త అనిల్ కుమార్, ఎంపీ వద్దిరాజు పది లక్షల రూపాయల ష్యూరిటీ బాండ్లను సమర్పించారు. అయితే.. రిలీజ్ ఆర్డర్స్ అందినప్పటికీ.. తీహార్ జైలు నుంచి కవితను విడుదల చేయడానికి కొన్ని గంటల ప్రాసెస్ కొనసాగింది.సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో కేటీఆర్, హారీష్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నేతలు తిహార్ జైలు వద్దకు చేరుకున్నారు. కవిత జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆమెకు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి ఆమెకు స్వాగతం పలికారు.. బయటకు వచ్చిన తర్వాత కొడుకు హత్తుకొని భావోద్వేగానికి గురయ్యారునేను 18 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. ఎన్నోఎత్తు పల్లాలు చూశా. ఇన్ని రోజులు ఒక తల్లిగా పిల్లలకు ఏనాడూ దూరంగా ఉండలేదు. నన్ను ఈ పరిస్థితికి తెచ్చిన వారికి కచ్చితంగా వడ్డీతో సహా సమాధానం చెబుతాను" అంటూ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర భావోద్వేగంతో అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలను ఎదుర్కొంటూ 166 రోజులపాటు ఢిల్లీ తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితకు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరుచేసింది.రాత్రి సరిగ్గా 9.11 గంటలకు తీహార్ జైలు నుంచి పిడికిలి బిగించి,జై తెలంగాణ అంటూ బయటకు వచ్చిన కవితకు బీఆర్ఎస్శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. గేటు బయటకు రాగానే పెద్దకుమారుడు ఆదిత్యను చూసిన కవిత భావోద్వేగానికి గురైఆలింగనం చేసుకున్నారు. పక్కనే ఉన్న సోదరుడు కేటీఆర్నుఆత్మీయ ఆలింగనం చేసుకోగా, కేటీఆర్ కవిత నుదిటిపైముద్దుపెట్టారు.భర్త అనిల్, హరీశ్రావులతో ఆలింగనం అనంతరం అక్కడున్న బీఆర్ఎస్ నేతలు సునీత లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్రెడ్డి, మాలోతు కవిత తదితరులను ఆప్యాయంగా పలకరించారు.

## కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కు శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ లాయర్ల కృషితోనే కవితకు బెయిల్ వచ్చిందన్నారు. కవితను బయటికి తీసుకొచ్చేందుకు కృషిచేసిన.. అభిషేక్ మను సింఘ్విని రాజ్యసభ సభ్యునిగా ఎన్నుకునేందుకు కేసీఆర్ మద్దతు ఇచ్చారని ఆరోపించారు. అలాగే కవితకు బెయిల్ రావడం కాంగ్రెస్, బీఆర్ఎస్ సమిష్టి విజయం అని పేర్కొన్నారు.. ఇందులో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ శుభాకాంక్షలు తెలుపుతున్నానని బండి ట్వీట్ చేశారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మన సాక్షి గొంతుక డెస్క్**



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రేయింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి తో పాటు సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.జీహెచ్ఎంసీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారం తీసుకొని సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆక్రమిస్తే తిరిగి ఇచ్చేయండి

### చంద్రబాబు సర్కార్ మాస్ వార్నింగ్



**మన సాక్షి గొంతుక డెస్క్**

హైడ్రా ప్రకంపనలు ఆంధ్రప్రదేశ్లో కూడా షేక్ చేస్తున్నాయి... ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాలు.. ఏవైనా కావొచ్చు.. ఆక్రమిస్తే తిరిగి ఇచ్చేయండి. లేదంటే అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం వార్నింగ్ ఇస్తోంది.హైదరాబాద్లో హైడ్రా హడలెత్తిస్తోంది.. అక్రమ కట్టడాల అంతుచూస్తోంది.. సామాన్యుడైనా, వీఐపీ అయినా... అందరికి ఒకే రూల్ అంటూ దూసుకెళ్తాంది.. ప్రజాప్రతినిధులైనా, రాజకీయ ప్రముఖులైనా, సెలబ్రిటీలైనా.. ఆక్రమణలు అని తేలితే నేలమట్టం చేసుడే.. ఇలా హైడ్రా.. హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ సంచలనంగా మారింది.. ఈ హైడ్రా ప్రకంపనలు ఆంధ్రప్రదేశ్లో కూడా షేక్ చేస్తున్నాయి... ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాలు.. ఏవైనా కావొచ్చు.. ఆక్రమిస్తే తిరిగి ఇచ్చేయండి. లేదంటే అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం వార్నింగ్ ఇస్తోంది.మున్సిపాలిటీల్లో ఆక్రమణకు గురైన భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేయాలని మునిసిపల్ శాఖమంత్రి నారాయణ హెచ్చరించారు. లేదంటే ప్రభుత్వమే లాక్కుంటుందని స్పష్టం చేశారుమరోవైపు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఆక్రమణలపై స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆక్రమణదారులు కబ్జా చేసిన చేసిన స్థలాలు తిరిగి ఇవ్వకుంటే.. హైడ్రా తరహా చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. పార్కులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు.. అక్రమార్కులు దారికి రాకుంటే హైడ్రా తరహా యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.కాగా.. హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతలతో ప్రకంపనలు పుట్టిస్తోంది. అటు ఏపీలోనూ ఇదే సీన్ రిపీట్ అవుతుందని అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీచేస్తోంది. ఆక్రమణల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని.. అక్రమార్కులు ముందే మేల్కొని ఆక్రమించిన స్థలాలను తిరిగి ఇచ్చేయాలని సూచిస్తోంది.

## 10 రోజుల పాటు ప్రజాపాలన

**మన సాక్షి గొంతుక డెస్క్**




తెలంగాణలో సెప్టెంబర్ 17 నుంచి 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం అధికారులు వివరాలు సేకరించనున్నారు.తెలంగాణలో సెప్టెంబర్ 17 నుంచి 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం అధికారులు వివరాలు సేకరించనున్నారు. పూర్తి హెల్త్ ప్రొఫైల్తో రాష్ట్రంలో ప్రతిఒక్కరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం క్షేత్రస్థాయి అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు.

## కేజీవాల్ కు మరోసారి నిరాశే....


**మనసాక్షి గొంతుక డెస్క్**



ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ క్రేజీ వాల్ కు మరోసారి నిరాశే ఎదురైంది. మనీలాండరింగ్కు సంబంధించిన సీబీఐ కేసులో కేజీవాల్ జ్యుడిషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. కేజీవాల్ కస్టడీని సెప్టెంబర్ 3న తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా మంగళవారం తీర్పునిచ్చారు.సీబీఐ కేసులో ఇంతకుముందు విధించిన కస్టడీ గడువు నేటితో ముగియడంతో కేజీవాల్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు. మరోవైపు కేజీవాల్ తోపాటు మరో ఐదుగురిని నిందితులుగా పేర్కొంటూ సీబీఐ దాఖలు చేసిన నాల్గో అనుబంధ ఛార్జ్‌షీట్ పైన కోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ ఉంచింది. దీనిపై సెప్టెంబర్ 3న విచారణ జరగనుంది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి**



**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**

సీజనల్ వ్యాధుల పట్ల బచ్చన్నపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో కేసులు పెరుగుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం వైద్య అధికారులు తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో అధికారులు దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రేయింగ్ ముమ్మరం చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

## న్యాయం, ధర్మం గెలిచింది

**బెయిల్ మంజూరు చేయడం హర్షణియం. టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా తమ పార్టీ ఎమ్మెల్సీ, కల్వకుంట్ల కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం తీవ్ర బాధాకరమని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి అన్నారు లిక్కర్ పాలసీతో ఆమెకు ఎటువంటి ప్రమేయం లేదని కుట్ర ఫన్నీ అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టారు అని,కవితకు బెయిల్ మంజూరు కావడం పట్ల తెలంగాణ ప్రజలు, మహిళామణులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జనగామ ఎమ్మెల్యే పై తెలంగాణ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు పెట్టిన, ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే నాయకుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి అని అన్నారు. రాజేశ్వర్ రెడ్డి వెంట జనగామ ప్రజానీకం ఉందని తెలియజేశారు.

## హైడ్రా కు మా పూర్తి మద్దతు .....

**ఎన్ ఎచ్ అర్ సి రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి. మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్ ఎచ్ ఆర్ సి కార్యాలయం ముందు హైడ్రా ప్రణాళికకు మద్దతుగా, అంతే కాకుండా ఈ పద్దతిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లకలకు కూడా విస్తరంప చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందివ్వడం జరిగింది...నగరం నడిబొడ్డున ఉండే హుస్సేన్‌సాగర్‌తోపాటు%ొ% దశాబ్దాలుగా హైదరాబాదీల దాహర్తిని తీర్చిన జంట సాగరాలను వేలాది చెరువులను తవ్వించారు. ఈ సరస్సులను సంరక్షించి వారసత్వ సంపదగా భవి ష్యత్ తరాలకు అందించా ల్సిన బాధ్యతను విస్మరిస్తూ చెరువులను చెరబడుతుం డటమే నేటి దౌర్భాగ్యమ్అందుకే ఇప్పుడు హైడ్రా రంగంలోకి దిగింది%ొ% నగరం లోని సరస్సులకు పూర్వవై భవం తెచ్చేందుకు ప్రయత్ని స్తోంది.హైదరాబాద్ కోటిన్నర జనాభాను కడుపులో పెట్టుకున్న విశ్వ నగరం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సగం కుటుంబాలకు ఆసరా మన హైదరాబాద్. తెలుగు రాష్ట్రాలే కాదు దేశం నలుమూలల నుంచి ఇక్కడి వచ్చి ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకుంటున్న వారు లక్షల్లోనే ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం విశ్వనగరం గా వర్ధిల్లాలని ఐదు శతాబ్దా ల క్రితమే మన పూర్వీకులు దీవించారు. అందమైన నగ రం నిర్మించాలని%ొ% నగరం నలుమూలలా సరస్సులను తవ్వించారు. కబ్జాలు చేస్తూ కోట్ల రూపాయల సంపాదన హైదరాబాద్ ఎంత బాగుం టే మనం అంత బాగుంటాం అనేది మన పూర్వీకుల ఆలోచన.కానీ, ప్రస్తుతం ఇక్కడున్న వారికి హైదరాబాద్ చరిత్ర తో పనిలేదన్నట్లే వ్యవహరి స్తున్నారు. అందమైన హైద రాబాద్.. ఆరోగ్య హైదరా బాద్.. ప్రశాంత హైదరాబాద్ కోరుకుంటూనే ఎవరికి తోచి న విధంగా వారు విధ్వంసం సృష్టిస్తున్నారు.సువిశాల రోడ్ల కోసం, అత్యాధునిక వసతుల కోసం నగరం నడిబొడ్డున ఉన్న చెరువులు, నాలాలను కప్పేస్తున్నారు. కబ్జాలు చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. పైసలు వస్తున్నాయని సంబరమే కానీ, భవిష్యత్ తరాలను నాశనం చేస్తున్నామని ఏ ఒక్కరూ ఆలోచించడం లేదు. ఇలాంటి వారి అత్యాశ ఫలితమే.. చిన్న వర్షం కురిసినా నగరంలో వరద పోటెత్తు తోంది%ొ% ఈ సమస్య పరిష్కా రంతోపాటు భవిష్యత్ తరా లకు భద్రత కల్పించేందుకు ఇప్పుడు హైడ్రా రంగంలోకి దిగింది.హైదరాబాద్ సిటీ పెరుగు తున్న కొద్దీ సమస్యలు రెట్టింపు అవుతున్నాయి. ఓ వైపు అభివృద్ధి సూచికలుబలంగాకనిపిస్తున్నాయని ఆనందపడాలో%ొ%చేసిన తప్పులూ వెంటాడుతు న్నాయని చింతించాలో తెలియని దుస్థితి. ఐదేళ్లు.. పదేళ్లుగా చేసిన తప్పులు కాదు.. మూడు, నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న తప్పులు ఇప్పుడు హైదరాబాద్ నగరాన్ని వెంటాడుతున్నారు.

ఆ తప్పులు సరిదిద్దడం అంత తేలిక కాదు. కానీ, ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయమే తీసుకుంది. చెరువులను చెరబట్టిన వారి భరతం పడుతూ హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చింది అది ఆదర్శనియం..అలాగే తెలంగాణ మొత్తం ప్రతి జిల్లాలో సైతం ఈ విధంగా ప్రతి నియోజకవర్గంలో సైతం హైడ్రా మాదిరిగా ఉండాలి అని అలాగే హైడ్రాకు ఏ విధంగా సహకారం అధిస్తున్నామో ఆ విదంగా ప్రతి జిల్లాకు మా జాతీయ మానవ హక్కుల సంఘము సహకరిస్తుంది అని తెలియజేస్తున్నాము.ఈ సందర్భంగా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం ప్రతి జిల్లాలో తొందరగా తీసుకోస్తారు అని తెలంగాణ ప్రభుత్వన్నీ మా సంస్థ ద్వారా కోరుకుంటున్నాం అన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికట్కూరు గ్రామానికి చెందిన బొడ్డు కరుణాకర్ ఆకస్మికంగా మరణించాడు అనివ విషయం తెలుసుకున్న చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఐదు వేల రూపాయలు అందించారు, అనంతరం వారు మాట్లాడుతూ, కర్ణాకర్ పిల్లల చదువుల నిమిత్తము భవిష్యత్తులో సహాయం అందిస్తామని వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు, ఇతని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం కోసం నా వంతు కృషి చేస్తానని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు, ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి కొండంత అండ

**బీఆర్ఎస్ నేత సందీప్ రెడ్డి**




**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ నేత చేతిరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రానికి చెందిన తుంగ శివాజీకి గత కొంతకాలం క్రితం కిడ్నీ ఆపరేషన్ కాగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా రూ. 60 వేలు మంజూరయ్యాయి. అట్టి చెక్కును మంగళవారం సందీప్ రెడ్డి చేతుల మీదుగా శివాజీకి అందజేశారు.

## కబ్జాకు గురైన సాయికుంటా

## చెరువు శిఖం భూమిని కాపాడాలి

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 28. (చెన్నూర్)**




మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ స్వప్న గారికి ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచిర్యాల పట్టణం అభివృద్ధి చెందుతున్న కొద్ది పట్టణంలోని చెరువులు కబ్జాకు గురవుతున్నాయి. ప్రభుత్వం ఒకపక్క చెరువులను కాపాడి వ్యవసాయానికి వెన్నుదన్నుగా ఉండాలంటే మరోపక్క రియల్ వ్యాపారులు స్థానిక రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల సహకారంతో పట్టణంలో ఉన్నటువంటి చెరువులను కబ్జాలు చేస్తూ అక్రమ వెంచర్లు వేస్తున్నారన్నారు. అంతేకాకుండా మంచిర్యాల మున్సిపాలిటీ పాలకవర్గం ప్రతిపాదించిన సాయికుంట చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు యొక్క పూర్వపుహద్దులను వదిలి కరకట్టలు పోయడం వల్ల ప్రభుత్వ ఆశయం దెబ్బతినడంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు అధికారులకు వరంగా మారింది. సాయికుంట చెరువు విషయం పై గతంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదు తో అధికారులు ఎఫ్ టి ఎల్ ఏర్పాటు చేసి శిఖం భూమిని వదిలేసారు. దాంతో అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు శిఖం భూమిని కబ్జా చేసి జోరుగా వెంచర్లు వేసి అక్రమ వ్యాపారాలు చేసారు. కావున అధికారులు విచారణ చేసి కబ్జాకు పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేపించి. ఆ యొక్క చెరువు శిఖం భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సల్మాన్ పాషా, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జుమ్మిడి గోపాల్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు, చేరాల వంశీ, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పూరెల్ల నితీష్, నేషనల్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, శివతేజ, టీపీవీఎస్ జిల్లా అధ్యక్షులు, అఖిల్‌డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, మరియు తదితరులు పాలుగోన్నారు.

## ఉపవర్గీకరణ చేస్తామన్నహామీని వెంటనే అమలు చేయాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(ఆగస్టు27):**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీ సీ రేజర్వేషన్లను 23 నుంచి 42 శాతానికి పెంచి ఉపవర్గీకరణ చేస్తామన్నహామీని వెంటనే అమలు చేయాలని ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో జరిగిన భాజపా మోర్చా రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పలు తీర్మానాలను ప్రకటించారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 73,74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 34శాతం చట్టపరమైన రేజర్వేషన్లు లభించాయని,తెలంగాణ ఏర్పడినాక కే సీ ఆర్ ప్రభుత్వము బీ సీ వ్యతిరేక విధానాలతో బీ సీ కులాలకు చెందిన డాటా ఉన్నప్పటికీ కూడా సకాలంలో కోర్టులకు ఉద్దేశ్యపూరితంగా అందించక పోవడంతో మరియు కోర్టుల అత్యుత్సహంతో బీ సీ ల పట్ల విచిత్ర నిభందనలు విదించడంతో బీ సీ రిజర్వేషన్స్ 23 శాతానికి తగ్గినయా అని అన్నారు.అదేవిధంగాఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీ సీ డిక్లరేషన్ పేరుతో రాష్ట్రంలో బీ సీ రేజర్వేషన్లను 23 నుండి 42శాతం కి పెంచి విద్య, ఉద్యోగ రంగాలలో మాదిరిగా ఉపవర్గీకరణ చేస్తామని తన మేనిఫెస్టోలో హామీయిచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు చెందిన బీ సీ కోటాను మాధ్యమార్గం అంటు 23శాతం కోర్టు తీర్పులకు లోబడి కేటాయిస్తూ,మిగిలిన 19 శాతం పార్టీ పరంగా ఇచ్చి మొత్తంగాసమర్ధించుకుంటున్నాడన్నారు.రేవంత్ రెడ్డి కూడా కే సీ ఆర్ లాగానే బీసీ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాడన్నారు.హిందు బీ సీ ల పట్ల కేసీ ఆర్ కు ఉన్నట్లే రేవంత్ కు కూడా ద్వేషం ఉందనడానికి ఇదే నిదర్శనం అన్నారు.కామారెడ్డి బీ సీ డిక్లరేషన్ అమలు చేయకుంటే కే సి ఆర్ కు, రేవంతుకు అసెంబ్లీ ఎన్నిక కామారెడ్డి ప్రజలు ఇచ్చిన తీర్పులాగే,రాష్ట్రంలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో కూడా రుజువు కాబోతుందని,ఇప్పటికైనా రాష్ట్ర బీ సీ రేజర్వేషన్ల పెంపు మరియు ఉప వర్గీకణతో కూడిన ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు.ఆతర్వాతనే స్థానికలు సంస్థల ఎన్నికల కు పోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జనగామ జిల్లా అధ్యక్షులు బాల్నె శ్రీనివాస్ గౌడ్,ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్పెల్లి సతీష్,ముంజల శ్రీనివాస్, ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి లు ద్యావర రాజు,గుంటీ అజయ్, ఓబీసీ నాయకులు కెమిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారత ఆధ్వర్యంలో

## బాలికలకు అవగాహన సదస్సు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

మహిళా సాధికారిత ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ మండలం నందు జడ్పీహై స్కూల్ మరియు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ నెమలిగొండ నందు నూతన విద్యా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అలాగే మహిళా సాధికారిత మరియు మహిళలు బాలికలు రక్షణ కొరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి బాల్య వివాహాల గురించి సోషల్ మీడియా సోషల్ మీడియా వల్ల జరిగే జరిగే అనర్థాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి లత,స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు,మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర,హేమలత పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ డ్డిపై

## రాజకీయ కక్ష సాధింపు....

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**



రాజకీయ కక్ష సాధింపు చర్య లో భాగంగానే కాంగ్రెస్ ప్రభు త్వం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ డ్డిపై తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని, ఇప్పటికై సీఎం రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగల కర్ణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పల్లా రాజేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా లు చేయడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి కలుగుతుందన్న ఇంటలిజెన్స్ నివేధిక అధారంగా పల్లాపై తప్పుడు కేసులు నమోదు చేయడం జరగిందన్నారు. హైడ్రా చర్యలతో ప్రజలను హై డ్రామా గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. పల్లా కేసులు కొత్తేమి కాదని తెలంగాణ ఉధ్యమ సమయంలోనే ఎన్నో కేసులు నమోదు కావడం జరిగిందని ఇప్పటికైనా సీఎం రేవంత్రెడ్డి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే, నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు

# జనగామ జిల్లా బాలుడి చికిత్స.. ఇక ప్రజాప్రభుత్వ బాధ్యత



**ముఖ్యమంత్రి ఆదేశాలతో**

**నిధులు,చికిత్సకు ఏర్పాట్లు**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జన్యు సంబంధిత వ్యాధితో బాధపడుతోన్న రెండున్నరేండ్ల బాలుడు మాధవన్ ఆరోగ్య బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆ బాలుడికి అవసరమైన శస్త్రచికిత్స,అందుకు అవసరమైన నిధుల విడుదలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. జనగామ జిల్లా జఫర్ గఢ్ మండలం తిమ్మంపేటకు చెందిన కుంభోజు మహేశ్వర్–అలేఖ్య దంపతుల రెండున్నరేళ్ల కుమారుడు మాధవన్ ఆరోగ్య పరిస్థితిపై వార్తా పత్రికల్లో వచ్చిన కథనానికి ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి,తక్షణ సాయానికి ఆదేశించింది. ఆ మేరకు సంబంధిత అధికారులు బాలుడి తల్లిదండ్రులను సంప్రదించి,వారి సమ్మతితో హైదరాబాద్ నిమ్స్ వైద్యులతో మాట్లాడి,చికిత్సకు ఏర్పాట్లు చేశారు. ఆపరేషన్ కు అవసరమయ్యే నిధులను ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందించాలని నిర్ణయించారు.

# కాలియా చిట్టిబాబుకు బియ్యం అందజేత



**వి ఎస్ నగర్ గ్రామానికి చెందిన కాలియా చిట్టిబాబు భార్య శాంతమ్మ అనరోగ్యంతో మరణించడంతో అదే గ్రామానికి చెందిన గొడుగు సతీష్, సందీప్ బ్రదర్స్ కాలియా చిట్టి బాబును పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు.**